

నవభూమి
జిల్లా అనుబంధం
28 అక్టోబర్,2024 సోమవారం | పేజీలు:5
www.epaper.navabhoomi.in


## ఉత్సాహంగా టీడీపీ సభ్యత్వ

# నమోదు



**ఒంగోలు-నవభూమి:** జిల్లాలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. పల్లె, పట్టణం తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ తెలుగు తమ్ముళ్లు ఎక్కడికక్కడ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సభ్యత్వ నమోదు ప్రారంభించడంతోపాటు వారు కూడా తీసుకున్నారు. ఈసారి రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందే అవకాశాన్ని అధి ష్ఠానం కల్పించడంతో పలువురు ప్రముఖులు స్వీకరించారు. అందులో వెనుకబడిన ప్రాంతమైన, ఎన్నికల్లో ఓటమి చెందినా ఏమాత్రం ఉత్సాహం తగ్గకుండా పనిచేస్తున్న వైపాలెం నియోజకవర్గంలో తొలిరోజే ఏకంగా 16 మంది రూ.లక్ష వంతున చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందారు. రెండు నెలలపాటు ఈ ప్రక్రియ సాగనుంది. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చి సులభంగా సభ్యత్వం పొందేలా ఏర్పాట్లు చేశారు. దీంతో పార్టీశ్రేణులు అనేక మంది ఎవరి సెల్‌ఫోన్‌లో వారు రూ.వంద చెల్లించి రెండేళ్లపాటు సాధారణ సభ్యత్వం తీసుకుంటున్నారు.కొండపిలో ప్రారంభించిన మంత్రి మంత్రి డాక్టర్ స్వామి శనివారం ఉదయం కొండపిలో సభ్యత్వ నమోదు ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్థానిక నేతలు సభ్యత్వం పొందారు. ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి చెరో లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందారు. పలువురు ఇతర నాయకులు సాధారణ సభ్యత్వం తీసుకున్నారు. కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి తాను రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకోగా మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సభ్యత్వ నమోదును ప్రారంభించారు. యర్రగొండపాలెంలో జరిగిన సమావేశంలో అక్కడి టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతోపాటు మరో 15మంది నియోజకవర్గ నాయకులు రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. దర్శిలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితోపాటు మరో ఇద్దరు కూడా శాశ్వత సభ్యులుగా చేరారు. మండల కేంద్రమైన మద్దిపాడులో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నేత, ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ రంగారావు సభ్యత్వం తీసుకోగా సంతనూతలపాడు మండలం మంగమూరులో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది.

## దళారులను నమ్మి రైతులు

# మోసపోకండి

**అమలాపురం. అక్టోబర్ 27.(నవభూమి ప్రతినిధి)** దళారులను మధ్య వర్తులను నమ్ముకొని మోసపోకుండా రాష్ట్ర ప్రభు త్వం రైతులకు కల్పిస్తున్న కనీసం మద్దతు ధరకు వి క్రయించుకొని ఆదాయా న్ని ఆర్జించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాతి ఆదివారం ఒక ప్రకటనలో రైతులకు సూచించా రు. జిల్లాలో నవంబర్ 6 వ తేదీ నుండి రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు 370 కేంద్రా లు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఖరిఫ్ 2024-25 రైతులు ఆరుగాల శ్రమించి పండి%శీ%చిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పించాలనే లక్ష్యంతో ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్న ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించడం జరుగు తుందన్నారు. గతంలో ఉన్న రాండమైజేషన్ ప్రస్తుతం లేదని రైతు తమకు ఇష్టం వచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించుకుని విక్రయిం చుకునే వెసులుబాటు ఉందన్నారు. కనీస మద్దతు ధరలు ప్రస్తుత ఖరీఫ్ లో సాధారణ రకం క్వింటాల్ ధాన్యానికి రూ.2300లు, 75 కేజీల ధాన్యానికి రూ.1725లు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ ధాన్యం రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ.1740లు గా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. ధాన్యం కొను గోలు చేసే సమయ%శీ%లో ప్రతి దశ లోను(ఐదు సార్లు) రైతుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశా లు పంపించడంతో పాటు గా ధాన్యాన్ని ప్రభుత్వాని కి విక్రయించదలచిన తేది, సమయంతో కూడి న కూపన్ రైతుకు అంద జేయబడుతుందన్నారు. నిర్దేశించిన తేదిన సాంకే తిక నిపుణుడు రైతు కల్లం వద్దకు వచ్చి ధాన్య నమూనాలను సేకరిం చి, కేంద్ర ప్రభుత్వ వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషిం చడం జరుగుతుందని ఆయన అన్నారు. నాణ్యత ప్రమాణాలకులో బడి ఉన్నట్లయితే సదరు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంద న్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు, లేదా నామిని నుంచి బయోమెట్రిక్ వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందని, ధాన్య వివరాలతో కూడిన రశీదు రైతుకు అందచే యబడుతుందన్నారు. ఈ వివరాలు అన్ని సమాచారం రూపంలో రైతు చరవాణికి సందేశం పంపబడుతుందన్నారు. సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జిపిఎస్ కోఆర్డినేట్స్ తో కూడిన వాహనాలలో రవాణా చేయబడుతుం దన్నారు. స్వీకరించిన ధాన్యం యొక్క వివరాలు నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి పంప బడుతుందని అక్కడ నుంచే రైతు ఆధార్కు లింక్ అయిన బ్యాంకు ఖాతాకు నేరుగా సొమ్ము జమ చేయడం జరుగు తుందన్నారు. రైతులు బహిరంగ మార్కెట్లో తాము పండించిన ధాన్యానికి అధిక ధర లభించినట్లయితే అమ్ము కోవచ్చునని కానీ ఆ యొక్క ధాన్యం పరిమాణ వివరాలను సంబంధిత రైతు సేవ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

జాయింట్ కలెక్టర్. టి నిశాంతి



## ఆదివాసులకే కేటాయించాలి



3

## చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు



2

## మెగా డీఎస్సీలో ఆదివాసులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

### ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల సహాయ కార్యదర్శి పండు జగదీష్



**జీలుగుమిల్లి నవభూమి న్యూస్** : 2024 మెగా డీఎస్సీలో ఆదివాసులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల సహాయ కార్యదర్శి పండు జగదీష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జీలుగుమిల్లి మండలం పండువారి గూడెంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. పండు జగదీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రసారంలో మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆదివాసులకు ప్రత్యేక జీవో తీసుకువచ్చి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని, కాబట్టి 2024 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ముందే ఆదివాసి ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చి ఆదివాసీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఉద్యమ కార్యచరణ లో భాగంగా ఈనెల 30 తేదీన ఐటిడిఏ కెఆర్ పురం నందు జరిగే మహాధర్నకు ఆదివాసి విద్యార్థులు, మహిళలు, ఆదివాసులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ మరియు హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు పండు చిన్న బాబు , ఆదివాసి నాయకులు పండు చిరంజీవి , ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కార్యవర్గ సభ్యులు పండు రాజేంద్ర , మరియు ఆదివాసి నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉండ్రాజువరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ప్రారంభం

**దెందులూరు అక్టోబర్ 27 నవభూమి** దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కేవలం 100 రూపాయలు తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తుందని తెలుగుదేశం పార్టీ ఉండ్రాజవరం గ్రామ టిడిపి బూత్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ అన్నారు. ఆదివారం దెందులూరు మండలం పోతునూరు శివారు ఉండ్రాజువరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. తెలుగు యువత అధ్యక్షులు ఎర్నేటి పండు. పార్టీ నాయకులు సుధా. రాంప్రసాద్. కర్రిబోతు ప్రసాద్. సున్నా రాంబాబు టిడిపి నేతలతో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉండ్రాజవరం గ్రామ టిడిపి బూత్ ఇంచార్జ్ బాయి రామప్రసాద్ నిర్వహించారు.



### టైర్ టు మార్కెట్లో ఆఫర్లు

# అందుబాటులో ఉన్నాయి

- బిగ్ బిస్కెట్లో దీపావళి పండుగ సందర్భంగా ఆఫర్లే..ఆఫర్లు
- ఇళ్లలో వాడుకునే అన్ని ఐటమ్స్ కొనుగోలు చేయండి..
- కేవలం పది నిమిషాల్లోనే కస్టమర్ల ఇంటికి చేరుతుంది
- ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి
- బిబి రిటైల్ మార్కెటింగ్ హెడ్ రాగాలీన శ్రీపాద

bigbasket
A TATA Enterprise

**విజయవాడ,అక్టోబర్ 27,(నవభూమి)::** విజయవాడ,విశాఖపట్నంలో పది నిమిషాల డెలివరీతో దీపావళి షాపింగ్‌ను ఆహ్లాదంగా మారుస్తున్న బిగ్‌బాస్కెట్,కస్టమర్‌లు వీలైనంత తక్కువ సమయంలో ఆఫర్లు అందిస్తుందని.. ప్రజలందరూ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని బిబి రిటైల్ మార్కెటింగ్ హెడ్ రాగాలీన శ్రీపాద కోరారు.ఈ సందర్భంగా బిబి రిటైల్ మార్కెటింగ్ హెడ్ రాగాలీన శ్రీపాద మాట్లాడుతూ ఫుల్ -స్టాక్ త్వరిత వాణిజ్య సంస్థగా మారుతోన్న బిగ్‌బాస్కెట్,తమ కస్టమర్ల ఇంటి ముంగిటకు కేవలం కిరాణా సామాగ్రిని మాత్రమే కాకుండా మరిన్నింటిని తీసుకువస్తోంది అని,ఈ మార్పు టైర్ 2 మార్కెట్‌లలో శీఘ్ర వాణిజ్య ఆఫర్‌లను విస్తరించడంలో బిగ్‌బాస్కెట్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని, కస్టమర్‌లు వీలైనంత తక్కువ సమయంలో అగ్ర శ్రేణి బ్రాండ్‌ల నుండి నాణ్యమైన ఉత్పత్తులను విస్తృతంగా సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నారన్నారు. దీపావళి సమీపిస్తున్నందున,కస్టమర్‌లకు అద్భుతమైన రీతిలో వివిధ రకాల ఉత్పత్తులను అందించడం ద్వారా పండుగ సీజన్‌ను మరింత వైభవంగా జరుపుకోవడానికి,కేవలం 10 నిమిషాల్లోనే వస్తువులను డెలివరీ చేస్తుంది అని,రాబోయే నెలల్లో క్రోమా నుండి సరికొత్త ఎలక్ట్రానిక్స్ మరియు గృహోపకరణాల నుంచి మాటెల్, హస్బ్రో,లెగో,బే బ్లేడ్ వంటి బ్రాండ్‌ల బొమ్మలు, అలాగే టాటా క్లిక్ నుండి దుస్తులు వంటివి అందించటానికి బిగ్‌బాస్కెట్ సిద్ధంగా ఉందన్నారు.టైర్ 2 మార్కెట్లు తమకు చాలా ముఖ్యమైనవి,తమ టైర్ 2 కస్టమర్‌ల నుండి 10 నిమిషాల్లో డెలివరీ చేయబడిన విస్తృత శ్రేణి ఉత్పత్తుల పట్ల వారు చూపుతున్న ఉత్సాహాన్ని చూసి సంతోషిస్తున్నామన్నారు.ఈ దీపావళి పండుగ సందర్భంగా బంగారం,వెండి నాణెములు, హోమ్ డెకర్,డ్రై ఫ్రూట్స్, గిఫ్టింగ్ శ్రేణి సహా దీపావళికి అవసరమైన అన్ని వస్తువులను 10 నిమిషాలలో కస్టమర్ల ఇంటి వద్ద అందించడం జరుగుతుందన్నారు.ప్రఖ్యాత బ్రాండ్‌ల నుండి అత్యుత్తమ శ్రేణి డీల్‌లు,10నిమిషాల డెలివరీతో, బిగ్‌బాస్కెట్,భారతదేశం అంతటా ఉన్న కస్టమర్‌లకు మరింత సౌకర్యవంతంగా,మరింత ఉత్తేజకరమైన అనుభవాలను అందిస్తూ,పండుగ షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచిస్తుందిన్నారు.

### ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక జిల్లా స్థాయి

# చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు

- ప్రభుత్వ పాఠశాల విభాగంలో విజేత నెల్లిపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు
- ప్రవేట్ పాఠశాల విభాగంలో విజేత విజయ సాధన పాఠశాల విద్యార్థులు
- ముఖ్య అతిథిగా హాజరైన ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు

**రంపచోడవరం నవభూమి న్యూస్** :ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రంపచోడవరం లోని ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల విభాగం నుండి యటపాక మండలం లోని జడ్పీహెచ్ఎస్ నెల్లిపాక పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జిల్లా స్థాయి విజేతలు నిలవడం జరిగింది.అలాగే ప్రైవేట్ పాఠశాల విభాగం నుండి కూనవరం మండలంలోని విజయ సాధన విద్యార్థులు మొదటి స్థానం సాధించడం జరిగింది. అదేవిధంగా నవంబర్ 9, 10వ తేదీలలో విశాఖపట్నం లో రాష్ట్ర స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్షలకు సెలెక్ట్ కావడం జరిగింది.ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ బాధ్యులు కె.వి.వి.సత్యనారాయణ , యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.విల్సన్ ,కన్వీనర్లు విశ్వరాజ్ ,బొజ్జయ్య, పి.కన్నారావు, పైడిమిల్లీ శ్రీను, అన్నీ మండల, జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ హితిక జనరల్ స్టోర్‌ను సందర్శించి..ఆదరించండి

**శ్రీ హితిక జనరల్ స్టోర్ అధినేత వెంకటేష్**

**ధనలక్ష్మిపురంలో నూతన శ్రీహితిక జనరల్ స్టోర్ ప్రారంభం**








**నెల్లూరు,అక్టోబర్ 27,(నవభూమి)::**నెల్లూరు ముత్తుకూరు సెంటర్ నుంచి ధనలక్ష్మిపురం దగ్గర నూతన శ్రీ హితిక జనరల్ స్టోర్ ను స్టోర్ అధినేత వెంకటేష్,భార్గవి,బంధుమిత్రులతో కలసి అట్టహాసంగా శ్రీ హితిక స్టోర్ ను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్టోర్ అధినేత వెంకటేష్,భార్గవిలు మాట్లాడుతూ ధనలక్ష్మిపురం చుట్ట పక్కల ప్రాంతాల ప్రజలందరికీ అన్నీ నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉండే విధంగా ధనలక్ష్మిపురం సెంటర్లో శ్రీ హితిక స్టోర్ ను నూతనంగా ప్రారంభించామన్నారు.ఈ స్టోర్ లో నిత్యావసర సరుకులతో పాటు,పండ్లు, కూరగాయలు,పలు రకాల ప్లాస్టిక్ వస్తువులు ఈ స్టోర్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. ధనలక్ష్మిపురం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ ఈ స్టోర్ సందర్శించి..ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లోకేష్,సుఖేష్,బందు మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో నైపుణ్యం పెంచేందుకు "ఎస్ఐపి అబాకస్" ఎంతో ఉపయోగం

**నెల్లూరు,అక్టోబర్ 27,(నవభూమి)::**పిల్లల్లో నైపుణ్యం పెంచేందుకు (ఎస్ ఐపి అబాకస్) పిల్లలకు లెక్కల్లో సులభంగా నేర్పించే చట్రమూ ఎంతో ఉపయోగపడుతుందని.. ఎస్ ఐపి అబాకస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గోపాలకృష్ణ పేర్కొన్నారు.ఎస్ ఐపి అబాకస్ నెల్లూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని పచ్చి పులుసు శ్రీరాములు కళ్యాణ మండపంలో (ఎస్ ఐపి అబాకస్)పై పిల్లలకు అవగాహన కల్పించే విధంగా మోడల్ టెస్ట్ పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐపి అబాకస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎస్ ఐపి అబాకస్ ను 2003వ సంవత్సరంలో ప్రారంభించామని.. 375 నగరాలలో ఎస్ ఐపి అబాకస్ బ్రాంచ్ లు ఉన్నాయని, అప్పటినుంచి సుమారు పది లక్షల మంది పిల్లలకు (ఎస్ ఐపి అబాకస్) పై అవగాహన కల్పించి.. పిల్లల్లో నైపుణ్యం పెంచే లెక్కలు సులభతరంగా నేర్చుకునే విధంగా మోడల్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం వలన పిల్లలకు నైపుణ్యం పెంచేందుకు ఎస్ ఐపి అబాకస్ అవగాహన కార్యక్రమం పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐపి అబాకస్ నెల్లూరు జిల్లా బ్రాంచ్ అధినేత సతీష్,బాలు,ఎస్ ఐపి అబాకస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



### షెడ్యూల్ ప్రాంతాల్లో నియామకాలు, నిధులు,నీరు

# ఆదివాసులకే కేటాయించాలి

- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు



**చింతూరు నవభూమి న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చింతూరులోని సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ( 3898/90) కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో మా నియామకాలు ,నిధులు, నీరు మాకే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ అరకు, కురపం సభలలో జీవో నెంబర్ 3 ను అమలు చేస్తాము అని హామీ ఇచ్చారు .ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని అన్నారు.భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులను అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో ఆర్టికల్ 244 (1) ,పేరా 4 ప్రకారం ఉద్యోగ నియామకాలు శత శాతం ఆదివాసులకి ఇవ్వాలని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ టిఎసి. ఏపీ తీర్మానం తేదీ: 18 -06-2020 ప్రకారం ప్రత్యేక ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. పీసా చట్టం, 1/70 చట్టం, అమాలు అవుతున్న ప్రాంతాలలో, జీవో నెంబర్ 3 కి వ్యతిరేకంగా స్థానిక ఆదివాసులకు రావలసిన ఉద్యోగాలు మైదాన ప్రాంత గిరిజనేతురులకు షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగాలు ఎలా ఇస్తారని ? ప్రశ్నించారు. అలా చేస్తే ఆదివాసులు తమ పిల్లల కోసం ప్రతి గ్రామంలో చైతన్య కార్యక్రమా లు ప్రారంభించి జీవో నెంబర్ 3 అమలు చేసే వరకు పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేసే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం తదానంతరం తాత్కాలిక కమిటీని రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు ప్రకటించడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పూనెం చిన్న వీరభద్రం, రాష్ట్ర కోశాధికారి దుర్గారెడ్డి, రాష్ట్ర కార్య దర్శులు పులి వీరయ్య, శీలం కృష్ణ , కుంజా శ్రీను, మీడియా ప్రతినిధి కారం వెంకటేశ్వర్లు, మహిళ కార్యదర్శి రవ్వ శాంత లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సవలం కోటి, సోడే రాజు, కోలా పవన్, కారం వెంకటేశ్వర్లు, కుంజా శ్రీను, పులి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### తగ్గించిన పాల ధరలను

# వెంటనే పెంచాలి

**మాడుగుల అక్టోబర్ 27 నవభూమి** విశాఖ డెయిరీ తగ్గించిన పాల ధరను వెంటనే పెంచాలని ఈనెల 29 న విశాఖ డెయిరీ వద్ద జరుగు మీటింగ్ ను జయప్రదంచేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరట నరసింహమూర్తి పిలుపు నిచ్చారు.శనివారం రాత్రి మాడుగుల మండలం వీరనారాయణం గ్రామంలో పాల రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసారు అనంతరం వారు మాట్లాడుతూ విశాఖ డెయిరీ యాజమాన్యం పాల ఉత్పత్తి దార్ల నుండి సేకరిస్తున్న పాలకు ధరలను తగ్గించడం అన్యాయమన్నారు.నేడు వ్యవసాయ రంగం లాభ సాటిగా లేకపోవడం తో,యువతి యువకులకు ఉపాధి అవకాశం లేక ఉత్తరాంధ్ర జిల్లాలోని సుమారు 3 లక్షల మంది రైతులు పాడి పై ఆధారపడి ఆవులను , గేదెలను మేపుకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు.ఈరోజు డెయిరీ ఇస్తున్న ధర ఏమాత్రం గిట్టు బాటుగా లేదన్నారు. కనీసంగా ఆవు పాల కు లీటరకు 50 రూపాయలు,గేదె పాలకు లీటరకు 100 రూపాయలు ఇవ్వాలి.కానీ విశాఖ డెయిరీ యాజమాన్యం ఆవు పాల కి లీటరు కు మూడు రూపాయలు తగ్గించడం వలన పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.పశు పోషణ వ్యయం విఫరీతంగా పెరిగినప్పటికీ విశాఖ డెయిరీ యాజమాన్యం పాల సేకరణ ధరలు పెంచకుండా ధరలను తగ్గించడం దుర్మార్గ మన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పాల ధరలను పెంచి పాడి రైతులను ప్రోత్సహించాల్సిన విశాఖ డెయిరీ యాజమాన్యం పాల సేకరణ ధరలను తగ్గించడంతో పాడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులతో సంప్రదించకుండా ఏకపక్షంగా పాల సేకరణ ధర తగ్గించడం సరికాదని తెలిపారు.గత రెండేళ్లు గా పాడి రైతులకు బోనష్ ఇవ్వకుండా తీవ్ర ద్రోహం చేసిందని తెలిపారు. వెంటనే విశాఖ డెయిరీ యాజమాన్యం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని తగ్గించిన ఆవు పాల ధరను పునరుద్దరించాలని ఈనెల 29 న గాజువాకలోని విశాఖ డెయిరీ వద్ద మూడు జిల్లాల రైతులతో సమావేశం జరుగుతుందని దిన్ని పాల రైతులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బిటి దోర అదిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## సూర్యలంక తీరంలో యువకుడి మృతి



**బాపట్ల-నవభూమి:** సముద్రంలో అలలు తాకిడికి యువకుడు గల్లంతయి మృతి చెందిన సంఘటన ఆదివారం బాపట్ల సూర్యలంక తీరంలో చోటుచేసుకుంది. గుంటూరు కొత్తపేటకు చెందిన రేషి కళ్యాణ్ (18 ) తన తండ్రి అనిల్ కుమార్ తో కలిసి సముద్రంలో మునుగుతుండగా ఒక్కసారిగా అలలు ఎగిసి పడటంతో ఇరువురు లోపలికి వెళ్ళిపోయారు. పోలీసులు గజాతగాళ్ళు అనిల్ కుమార్ను రక్షించగా కళ్యాణ్ గల్లంతయ్యాడు. సాయంత్రానికి కళ్యాణ్ మృతదేహం తీరానికి చేరుకుంది. బాపట్ల ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టంకు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసులు ఆకస్మిక దాడులు

### 10వేల లీటర్ల ఊట ధ్వంసం

### సీఐ కన్నప్ప రాజు ఏఎస్పీ టీమ్ సహకారంతో దాడులు

**ఎటపాక నవభూమి న్యూస్ :** ఆదివారం ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ టీమ్ తో సీఐ కన్నప్ప రాజు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాల పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎటపాక మండలం గుండువారిగూడెం గ్రామంలో ఐడి అరకు, బెల్లం వాష్లకు సంబంధించి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి సుమారు 10,000 లీటర్ల వాష్ను ధ్వంసం చేశారు. నాటు సారా తయారీ సామగ్రి, డ్రమ్ములను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారీ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువతా మత్తు పదార్థాలకు బానిసపాలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు.గంజాయి రవాణా నిర్వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు.









# సిద్ధమైన కొత్త టీమ్

**ఒంగోలు, -నవభూమి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు నెలలు పూర్తి కావస్తుండగా జిల్లాలో కీలక శాఖల అధికారుల నియామకం పూర్తికావచ్చింది. ఇంకా కొద్దిశాఖల్లో ఇన్చార్జిలు కొనసాగుతున్నారు. ప్రభుత్వ ప్రా?ధాన్యతలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికార యంత్రాంగం కీలకం కాగా ప్రతి రెండు, మూడేళ్లకు ఒకసారి సాధారణంగా జిల్లాస్థాయి అధికారుల మార్పులు, చేర్పులు జరుగుతాయి. అందులో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినప్పుడు విధిగా జిల్లాస్థాయి అధికారుల బదిలీలు ఉంటాయి. జిల్లాలోని అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సూచనలకు రాష్ట్ర స్థాయిలో మంత్రులు, ఉన్నతాధికారులు ప్రాధాన్యం ఇచ్చి వారి సిఫార్సులకు అనుగుణంగా నియామకాలు చేస్తుంటారు. కీలక అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టాలన్న లక్ష్యంతో ఇలా జరుగుతాయి. జిల్లాలో ఈసారి బదిలీలు దాదాపు ఒక కొలిక్కి రాగా పంచాయతీరాజ్ మినహా ఇతర శాఖల్లో జిల్లా ప్రజాప్రతినిధులకు సిఫార్సులకు ప్రాధాన్యం లభించింది. అలాగే ఇరిగేషన్, ఇతరత్రా కొన్నింటిలో నేరుగా రాష్ట్రస్థాయి నుంచి నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే పోస్టింగ్లలో ఎవరికి ప్రాధాన్యం ఇచ్చారన్న విషయాన్ని పక్కన పెడితే కీలక శాఖ అధికారుల నియామకాలు ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. సాధారణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే జిల్లాలో అత్యంత కీలకమైన కలెక్టర్, ఎస్పీల బదిలీలు జరిగి కొత్తవారు వస్తారు. అదే పరిస్థితి ఈసారి కూడా కొనసాగింది. జిల్లాకు కొత్త కలెక్టర్గా తమీమ్ అన్సారియా జూన్లో రాగా, జూలై తొలిపక్షంలోనే ఎస్పీగా దామోదర్ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత కొద్దిగా ఆలస్యంగా అ?ధికారుల నియామకాలు చేపట్టారు.




సెప్టెంబరు ఆఖరు నుంచి భారీగా నియామకాలు జరిగి ప్రస్తుతం ఒక కొలిక్కి వచ్చాయి. ఈ నెలలోనే అత్యధికం కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్తగా జిల్లాకు నియమితులైన అధికారులు ఈనెలలో పెద్దసంఖ్యలోనే చేరారు. రెవెన్యూ శాఖల్లో చూస్తే ఎన్నికల ముందు నుంచి ఉన్న జేసీ గోపాలకృష్ణ ఇక్కడే కొనసాగుతుండగా తర్వాత కీలకంగా ఉండే డీఆర్వో ఓబులేషు నియామకం జరిగింది. ఆయన త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. మార్కాపురం సబ్ కలెక్టర్గా త్రివినా?థ్తోపాటు ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలుగా లక్ష్మీప్రసన్న కేశవర్ధన్రెడ్డిలు వచ్చారు. అలాగే పోలీసు శాఖ విషయానికి వస్తే అన్ని సబ్ డివిజన్లు, సర్కిళ్లకు కొత్త డీఎస్పీలు, సీఐలు వచ్చారు. లూప్లైన్లో ఉండే ఏఎస్పీ పోస్టుల్లోనూ కొత్తవారే చేరారు. పంచాయతీరాజ్లో కీలకమైన జడ్పీ సీఈవోగా చిరంజీవి, డిప్యూటీ సీఈవోగా బాలమ్మ, డ్వామా పీడీగా జోసఫ్కుమార్, డీపీవోగా గొట్టిపాటి వెంకటనాయుడులు బాధ్యతలు స్వీకరించారు. జలవనరుల శాఖలో సీఈగా శ్యాంప్రసాద్, ప్రాజెక్టుల ఎస్ఈగా అబ్దుల్ సలీం, ఎన్నెస్పీ ఎస్ఈగా వరలక్ష్మి చేరారు. విద్యుత్ శాఖ ఎస్ఈగా కట్టా వెంకటేశ్వర్లు, ఒంగోలు ఈఈగా మాకినేని హరిబాబు, డీఎస్వోగా ఎస్.పద్మశ్రీ, గనుల శాఖ డీడీగా రాజశేఖర్, డీఈవోగా కిరణ్కుమార్, సర్వే ఏడీగా గౌస్బాషాలు బాధ్యతలు చేపట్టారు. ఎక్సైజ్ శాఖలో డీసీగా హేమంత్నాగరాజు, ఏసీగా కె.విజయ, ఈఎస్గా ఖాజామొహిద్దీన్లు చేరారు. వ్యవసాయ, పశు సంవర్ధకశాఖల్లో బదిలీలు లేక గతంలో ఉన్న అ?ధికారులే కొనసాగుతున్నారు. డీఆర్డీఏలో బదిలీలు ఇంకా జరగలేదు. ఇక ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, హౌసింగ్, మెడికల్ వంటి శాఖల్లో ఉద్యోగ విరమణ ఖాళీలతో ఇన్చార్జి అధికారులు ఉండగా పలు ఇతర శాఖల్లోనూ మార్పులు, చేర్పులు జరిగాయి. ఇంచుమించు అన్నిశాఖల్లో సబ్ డివిజన్, మండల, గ్రామస్థాయి వరకు బదిలీలు జరిగి కొత్తవారు చేరారు. మొత్తంగా జిల్లాలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కొత్త టీమ్సిద్ధమైంది.

# ప్రతి కార్యకర్త సంక్షేమానికి కృషి

**మార్కాపురం, -నవభూమి:** కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక జవహర్నగర్ కాలనీ లోని టీడీపీ కార్యాలయంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ఆయన సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం నియోజకర్గంలో 50 వేల పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నట్లు తెలిపారు. ప్రతి నాయకుడు, క్రియాశీలక కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాల న్నారు. ముఖ్యంగా సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా ఉందనే విషయాన్ని కార్యకర్తలకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, కౌన్సిలర్ నాలి కొండయ్య, మాలపాటి వెంకటరెడ్డి, మర్రి.కొండలు, తడికమళ్ల బాలసుబ్బారావు, కొప్పుల వెంకటే శ్వర్లు, పఠాన్ హుసేన్ఖాన్, షాకీర్, దూపాటి యలమంద, మేడిద రంగస్వామి పాల్గొన్నారు.టీడీపీ సభ్యత్వాన్ని ప్రతి కార్యకర్త తీసుకోవాలని వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్బాబు అన్నారు. శనివారం ఎర్రగొండపాలెం పట్టణంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభంచారు. ముందుగా ఎరిక్షన్బాబు లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం తీసుకొని మరో 15 మందికి లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం ఇప్పించారు. సభ్యత్వం ఇప్పించారు. కస్టర్ల వారిగా ప్రతి ఒక్కరు టీడీపీ సభ్యత్వం తీసుకోనేందుకు టీడీపీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, పయ్యావుల ప్రసాద్, మల్లికార్జునరెడ్డి, నాయకులు వేగినాటి శ్రీనివాస్, కామేపల్లి వెంకటేశ్వర్లు,కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, శనగా నారాయణరెడ్డి, షేక్.వలి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కంభం : మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. కంభం పట్టణంలో సభ్యత్వ నమో దు కార్యక్రమాన్ని షేక్ అత్తర్హుస్సేన్, చమన్ తది తరులు 53, 54 పోలింగ్ కేంద్రాల పరిధిలో నమోదు చేయించారు.కార్యక్రమంలో బూత్ కన్వీనర్ నాగూర్వలి, ఖాదర్వలి, ఖాదర్హుస్సేన్, రజాక్, రవి, పాల్గొన్నారు.పెద్దదోర్నాల : స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం వీధిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని తెలుగు యువత అధ్యక్షులు దొడ్డా శేషాద్రి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు చంటి, షేక్ సమ్మద్బాష, ఈదర మల్లయ్య, షేక్ ఇస్మాయిల్, బాష, ఎలకపాటి చెంచయ్య, బట్టు సుధాకర్రెడ్డి, ఏర్వ మల్లికార్జునరెడ్డి, షేక్. మౌలాలి, రఫీ, తాతిరెడ్డి, దానం తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసును ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి






**నెల్లూరు,అక్టోబర్ 27,(నవభూమి):**:నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ దగ్గర నూతన నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని.. నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అధినేతలు కిరాక్ ఆర్ పి,పీజే అరవింద్ రెడ్డి, బంధుమిత్రులతో కలిసి నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసును అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అధినేతలు కిరాక్ ఆర్ పి మాట్లాడుతూ భారతదేశంలోనే చాపల పులుసు రుచులలో పేరుగాంచిన నెల్లూరులో నూతన నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు ప్రారంభించామని.. సందర్శించి.. ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మలికిపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యక్రమంలో నిర్వహించబడును

## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం. అక్టోబర్27. (నవభూమి ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక. సోమవారం 10 గంటల నుంచి మల్కి పురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మం నిర్వహిం చడం జరుగుతుందని అమలా పురం రెవిన్యూ డివిజన్ అధికారులు మల్కిపురం ఎంపీడీవో కార్యాల యంలో పాల్గొనాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కూడా మల్కిపురం ఎంపీడీవో కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున మండల పరిధి లోని అర్జీదారులు ఈ విష యాన్ని గమనించి తమ సమస్యలను డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగు పరి ష్కార మార్గాలు పొందా లని ఆయన ఆ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.



# గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామానికి మంచినీరు అందించడమే మా లక్ష్యం- సర్పంచ్ నాగమణి



**కూనవరం నవభూమి న్యూస్** :అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం పెద్ద ఆర్కు ర్ గ్రామపంచాయతీలో ఆదివారం నాడు రేపాక పాడు గ్రామంలో కొత్త పైప్ లైన్ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి పనులు సర్పంచ్ నాగమణి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పెద్ద ఆర్కు ర్ పంచాయతీలో మేము పాలకమండలి గా ఏర్పడిన తర్వాత అన్ని గ్రామాలలో మంచినీటికి ఇబ్బందులు లేకుండా చూడడానికి పంచాయతీ సిబ్బందితో పాటు కలెక్టర్ స్థాయి మరియు ఐటీడీఏ పిఓ స్థాయి వరకు అధికారులు సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నాను అని అన్నారు. రేపకపాడు తో పాటు రేపాక కాలనీలో కొత్త పైపులైన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించుకున్నామని తెలిపారు. అదేవిధంగా పెద్ద ఆర్కు ర్, పై గుంపులో ఎక్స్టెన్షన్ పైప్ లైన్ చేయుటకు కూడా నిర్ణయించామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్చార్జ్ సెక్రెటరీ, వార్డు మెంబర్ తొండ లక్ష్మణ్ ,మండల ఆదివాసి గిరిజన సంఘం నాయకులు బాబు బొ ర్రయ్య, తెల్లం తమ్మయ్య, పోడియం రామారావు, కన్నయ్య , స్థానిక గిరిజన సంఘం నాయకులు మడకం జోగయ్య , గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చాలి

## సీపీఐ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్యశ్రీధర్




**నవభుమి – బాపట్ల** : ఎన్నికల హామీలను నెరవేర్చాలని సీపీఐ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్యశ్రీధర్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కౌన్సిల్ సమావేశన్ని జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మామిడిబత్తుల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భాగ్యశ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అమలు కానీ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినప్పటికీ అమలకు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. మహిళలకు ఉచిత బస్సు,అదేవిధంగా నిరుద్యోగ భృతి రూ. 3000 అటకెక్కించారన్నారు. గతంలో కంటే నిత్యవసర వస్తువుల ధరలు 300 శాతం పెరిగిన ధరలు తగ్గించడం మర్చిపోయారు,కరెంట్ చార్జీలు విషయం వస్తే మా ప్రభుత్వం పెంచమని చాటు మాటుగా యూనిట్లు వందశాతం పెంచి తమాషా చూస్తున్నారన్నారు. వాలంటీర్లకు రూ. 5000 కాదు పదివేల గౌరవ వేతనం అని వాళ్ళు అడక్కుండానే చంద్రబాబు హామీ ఇచ్చి వారి ఊసే ఎత్తటం మానేశారన్నారు. ఇటువంటి ఎన్డీఏ పాలనకు వ్యతిరేకంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉండి ఇచ్చిన వాగ్దానాలు అమలుపరిచే వరకు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సీపీఐ కార్యదర్శి బక్క వెంకట్ రామకృష్ణారెడ్డి, కనకారెడ్డి,అసోది కృష్ణారెడ్డి,కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి : ఎమ్మెల్యే బండారు




**మాడుగుల అక్టోబర్ 27 నవభూమి** మండలం పరిషత్ కార్యాలయం లో శనివారం ఎంపీపీ వెంకట రాజారాం ఆధ్వర్యం లో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి అని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టేటపుడు గ్రామంలోని అధికారులను ,ప్రభుత్వ సిబ్బందిని , ప్రజా ప్రతినిధులను సమన్వయ పరచుకుంటూ పని చేయాలి అని అన్నారు. ముఖ్యంగా గ్రామం లోని సర్పంచ్ లకు , ఎంపీటీసీ లకు చెప్పకుండా ఈ కార్యక్రమం చేపట్టకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.రమాదేవి , ఎంపిడిఓ కె.అప్పారావు, జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ , వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస్ , ప్రభుత్వ అధికారులు , అన్ని గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డా.సీహెచ్ నరసింహులు



**మాడుగుల అక్టోబర్ నవభూమి** మండలంలోని ఉచిత నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఈ నెల 31 వరకు జరగనున్నట్లు పాడేరు పశుసంవర్థక శాఖ ఉప సంచాలకులు డాక్టర్.సి. హెచ్ నరసింహులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మండలం లోని సాగరం గ్రామం లోని జరుగుతున్న ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలం లోని అన్ని గ్రామాల లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గొర్రెలు మేకల కు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. కాబట్టి గొర్రెలు మేకలు పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మేకల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం పరిష్కార వేదిక కోనసీమ జిల్లాలో కలెక్టరేట్లో యధావిధిగా జరుగుతుంది

**అమలాపురం. అక్టోబర్. 27. (నవభూమిప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలెక్టరేట్ భవనం నందు సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి నిర్వహిస్తారని కలెక్టరేట్ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఫిర్యాదులు తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.